# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 15 జులై, 2025 | పేజీలు : 06




జయశంకర్ భూపాలపల్లి జిల్లా సిపిఐ 5వ మహాసభల భారీ ర్యాలీలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, తక్కల్లపల్లి శ్రీనివాసరావు, పలువురు పార్టీ నాయకులు

## ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే...
# కఠిన చర్యలు

జిల్లా ఎస్పి కిరణ్ ఖరే



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** అనధికార చిట్ ఫండ్, అక్రమ ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న సంబంధిత వ్యక్తులపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పి కిరణ్ ఖరే హెచ్చరించారు. సోమవారం ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా నలు మూల నుంచి వచ్చిన 24 మంది బాధితులు ఎస్పిని కలిసి తమ సమస్యలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు అనధికార చిట్ ఫండ్, అక్రమ ఫైనాన్స్ ఆగడాలపై ఎస్పికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, జిల్లాలో అనుమతుల్లేని, అనధికార చిట్ ఫండ్ ఫైనాన్స్, దందాలు చేసే వారిపై కేసుల నమోదుతో పాటు చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనధికార చిట్ ఫండ్, అక్రమ ఫైనాన్స్ వ్యాపారం వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే జయశంకర్ జిల్లా ప్రజలు, తమ సమస్యలను సిసిఎస్/ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్‌కు 87126 58108 కు ఫోన్ ద్వారా తెలుపవచ్చని, ఎస్పి పేర్కొన్నారు. పేదలు, సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురికావద్దనేది పోలీసు శాఖ అభిమతమని ఎస్పి స్పష్టం చేశారు.



### గ్రీవెన్స్ దరఖాస్తుల పరిష్కారం
# వేగవంతం

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ప్రజవాణిలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని, వారి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని వివరించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు, ఆర్డీవోలు, కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

### మహిళల ఆర్థికాభివృద్ధికి
# విశేష కృషి


రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**ప్రజాపక్షం/కాటారం:** మహిళా స్వశక్తి సంఘాలు క్రియాశీలకంగా పనిచేసి ఉపాధి అవకాశాలను మెరుగు పర్చుకోవాలని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంథని నియోజకవర్గం పరిధిలోని కాటారం,మహా దేవపూర్, మల్లాహర్, మహా ముత్తారం, పలిమెల మండలాల స్వయం సహాయక సంఘాలకు జిల్లా వృద్ధిసంస్థ ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాలు, బ్యాంక్ లింకేజీ,ప్రమాద భీమా, రుణ భీమా, మహిళా సంఘాల ద్వారా నడుపుతున్న

తరువాయి 2లో

# దీన్ దయాల్ అజవిక యోజనతో యువతకు ఉపాధి కల్పించాలి

సంగారెడ్డి కలెక్టర్ పి.ప్రావీణ్యా

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :**కేంద్ర ప్రభుత్వం పట్టణ ప్రాంత నిరుద్యోగ యువత ఉపాధి కోసం ప్రారంభించిన దీన్ దయాల్ అజీవిక యోజన ద్వారా యువతకు విస్త్రత స్థాయిలో ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవలని జిల్లా కలెక్టరర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ముగిసిన తర్వాత జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. యువత స్వయం ఉపాది కోసం ఉద్ధేశించిన ప్రదాన మంత్రి దీన్ దయాల్ అజివీక యోజన కార్యక్రమంపై సంగారెడ్డి మున్సిపాలిటీలో యువతకు విస్త్రత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ పథకం ద్వారా మున్సిపాలిటీలో పనిచేఏ కార్మికులకు డోమెస్టిక్ వర్కర్లు వేస్టు మేనేజ్మెంట్ వర్కర్లకు భారత ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ పథకం ప్రారంభించిందన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో మెప్మా మున్సిపల్ అధికారులు సంయుక్తంగా స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమన్వయం చేసి పట్టణంలోని రవాణా కార్మికులు నిర్మాణ కార్మికులు ,గృహకార్మికులు వ్యర్థ పదార్థాల నిర్వాహకుల సంరక్షణ కార్మికులకు ఈ పథకం ద్వారా బ్యాంకుకు సంబందించిన ఋణాలు సకాలంలో అందించాలన్నారు. టార్గెట్ ను చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ పేదలకు ప్రభుత్వ సామాజిక భద్రత పతకాలతో కలిపి ఈ పథకం విజయవంతం కోసం కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు 50 శాతం కన్నా తక్కువ ప్రారంభమైన మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి లబ్దిదారులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభమైందన్నారు. మొక్కలు నాటడానికి పిట్టింగ్ అండ్ ప్లాంటేషన్ సంబందించి వివరాలను వెంటనే ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. జిల్లాలోని వివిధ శాఖల వారీగా నిర్దేశించిన టార్గెట్ ను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని నాటిన ప్రతి మొక్క సంరక్షణ కోసం చేపట్టాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు మండలాల వారీగా మండల సమాఖ్య సమీక్ష నిర్వహించి వనమహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఖచ్చితంగా వసతి గృహాలను తనిఖీ చేయాలన్నారు. అటవీశాఖ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు శాఖల వారీగా వన మహోత్సవం సిద్దం చేయాలాన్నరు. ఈ నెల 14 నుండి 18 వరకు అన్ని మండలాలలో స్వయం సహాయక సంఘాల గ్రూప్ మహిళలతో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం గ్రామీణాభివృద్ధి సంస్థ పంచాయతీరాజ్ అధికారులు కృషి చేయాలన్నారు. బెస్మెంట్ స్థాయిలో ఉన్న ఇండ్లకు అందించిన లక్ష రూపాయల వివరాలు ఆనెన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఇటీవల తెల్లాపూర్ మున్సిపాలిటీల పరిధిలో లైన డిపార్మెంట్ అధికారులతో కలిసి కొల్లూరు లు బిహెచ్క్ గృహాలు పరిశీలించడం జరిగిందన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ లో వార్డు ఆఫీసర్లతో గృహజ్యోతి దరఖాస్తు కౌంటర్లు ఏర్పాటు చేయలని సూచించారు. అర్హులను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా పథకాలు లబ్దిదారులకు చేరే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాధురి డిఆర్ఓ పద్మజరాణి, సంబందిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రుల గొడవకు బలైన చిన్నారి

ప్రజాపక్షం/శివ్వంపేట : తల్లిదండ్రుల గొడవలో చిన్నారికి గాయాలై మృతిచెందిన ఘటన శివ్వంపేటలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెళితే శివ్వంపేటకు చెందిన కుంట లావణ్య, మహేష్‌లు భార్యభర్తలు ఉండగా వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ నెల 5వ తేదిన మధ్యాహ్నం 1గంటల ప్రాంతంలో భర్త మహేశ్ మద్యం మత్తులో భార్యతో గొడవ పడ్డాడు. ఈ గొడవలో లావణ్య చేతిలో ఉన్న అతని చిన్న కూతురు ఆకాంక్ష (ఒక సంవత్సరం) ఒక్క సారిగా జారి కిందపడింది. దీంతో వెంటనే అపస్మారక స్థితిలోకి వెళ్లింది. పాపను చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. మృత్యువుతో పోరాడి సోమవారం మృతిచెందింది. ఈ విషయమై కుంట లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐమధుకర్‌రెడ్డి తెలిపారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి ఎర్రబెల్లి పరామర్శ

ప్రజాపక్షం/దేవరుప్పుల: దేవరుప్పుల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ తండ్రి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని సుప్రజ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యంఅందించాలనివైద్యులకు సూచించా రు.

# అక్రమ ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు..

ఎస్ఐ బి.సౌజన్య

ప్రజాపక్షం/బెజ్జంకి:అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ బి.సౌజన్య తెలిపారు.సోమవారం మండల పరిధిలోని తోటపల్లి గ్రామ శివారులోని మోయతుమ్మెదవాగు నుండి అనుమతులు లేకుండా అక్రమంగా నిలువ చేసిన ఇసుక నిల్వలను ఎస్ఐ పట్టుకొని రెవెన్యూ అధికారులకు అప్పగించారు.అనంతరం ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పేరుతో ఇసుకను అక్రమంగా తరలిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.ఇసుక రవాణాకు వినియోగించే వాహన డ్రైవర్లకు తప్పని సరి డ్రైవింగ్ లైసెన్సుతో పాటు ట్రాక్టర్,ట్రాలీకి సైతం వాహనాలకు నెంబర్ ప్లేటు ఉండాలని అన్నారు.మండల వ్యాప్తంగా అక్రమంగా ఇసుక రవాణా,నిల్వలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని,అక్రమ ఇసుక నిల్వలు ఏ ప్రదేశంలోఐతే పట్టుబడతాయోఆభూయజమాని కూడా చర్యలకుబాధ్యులవుతారని తెలిపారు.

**కూలీలతో మమేకమై వరినాటు వేసిన ఎస్ఐ**

మండలంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న బి.సౌజన్య సోమవారం ముత్తన్నపేట గ్రామ శివారులోని ఓ వరి పొలంలో మహిళా కూలీలతో కలిసి పోలంలో వరి నాట్లు వేసుకుంటూ వారితో కాసేపు ముచ్చటించి వారి స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మహిళలకు చైన్ స్నాచింగ్‌పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు వ్యవసాయ పనులకు వెళ్ళినప్పుడు బంగారు ఆభరణాలు ధరించకూడదని సూచించారు.అపరిచిత వ్యక్తులు కనపడితే తక్షణమే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని లేదా డయల్ 100 కు చేయాని తెలిపారు.

# ఎస్సారెస్పీ కెనాల్ కట్టను రక్షించేది ఎవరు ?

కనుమరుగవుతున్న కెనాల్ కట్ట

పట్టించుకోని అధికారులు



ప్రజాపక్షం/రాయపర్తి: వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో ఎస్సారెస్పీ కెనాల్ కట్టలు కనుమరుగవుతున్నాయి. కెనాల్ సేఫ్టీ వాల్ మట్టిని కొందరు అక్రమార్కులు పగలు, రాత్రి తేడాలేకుండా అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మండల కేంద్రం మీదుగా ఎస్సారెస్పీ స్టేజ్ 2 ప్రధాన కాలువకు ఉన్న సేఫ్టీ వాల్స్ (మొరం గడ్డలు) కనుమరుగవుతున్నాయి. మట్టి వ్యాపారులు అక్రమంగా తరలిస్తూ లక్షలు గడిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన కొందరు సేఫ్టీ వాల్ (మొరం గడ్డ)లను తొలగించి సాగు భూములుగా మార్చుకుంటున్నారు.గతంలో కెనాల్ కాలు వ పోయినటువంటి రైతుల భూములకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించింది. అయినప్పటికీ ఎవరు పట్టించుకోరనే ఆలోచనలతో కొంత మంది సేఫ్టీ వాల్‌ను తొలగించి సాగు భూములుగా మార్చుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అదికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, కెనాల్ కట్టను రక్షించే వారు కరువయ్యారని ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కెనాల్ కట్టను తొలగించి పంట పొలాలుగా మార్చుకుంటున్న అక్రమార్కులపై చర్యలు తీసుకుని ఆక్రమణకు గురైన భూములను స్వాధీనం చేసుకుని ఎస్ఆర్ఎస్పీ కెనాల్ కాపాడాలని కోరుకుంటున్నారు.

# హేమాచలంలో ఎఐ సౌత్ ఇండియా సిఇఒ పూజలు



ప్రజాపక్షం/మంగపేట:తెలంగాణాలో రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన స్వయంభువుగా వెలసిన పుణ్య క్షేత్రం మండలంలోని మల్లూరు హేమాచల శ్రీ లక్ష్మీనృసింహ స్వామి ఆదిలక్ష్మి చెంచులక్ష్మి అమ్మవార్లను పిక్సల్ ఎరా ఇండియా కంపని సిఇఒ సౌతిండియా ఎఐ ఎక్స్ పర్ట్ కుషాల్ సోనీ సోమవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయానికి చేరుకున్న కుషాల్ సోనీని ఆలయ అర్చకులు సాదరస్వాగతం పలికి గర్భాలయంలోని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి పుట్టు ఆలయం మహిమ చింతామణి జలపాతం దైత అమ్మవారి గురించి స్వామివారి విశిష్టత మహిమలు ఆలయ అర్చకులు వారికీ వివరించినారు. ఈ సందర్భంగా కుషాల్ సోనీ మాట్లాడుతూ, కంపెనీ పర్యటనలలో భాగంగా ఆదివారం హైదరాబాద్‌కు వస్తూ విమానంలో సోషల్ మీడియా ద్వార ములుగు జిల్లా మంగపేట మండలంలో మల్లూరులో శ్రీ లక్ష్మి నరసింహ గుట్ట ఆలయం గురించి చరిత్రలు వ్యాసాలు వీడియోలు చూసి ఒక్క సారి వెళ్ళివద్దామని అనుకొని మేము రావడం జరిగింది. అనుకున్నదానికంటే గుట్ట పైన చల్లని వాతావరణం పచ్చని అటవీ ఎత్తాయినా గుట్ట చింతామణి జలపాతం విశాలమైన పార్కింగ్ స్థలం వచ్చిపోయే భక్తులకు సకల ఏర్పాట్లు ఇవన్నీ బాగా నచ్చాయి అని తెలిపారు. వీరి వెంట ఆలయ ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పూజారి శ్రీనివాస్, రెడిన్ రవికుమార్, అక్కేపెల్లి రాజేష్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా అరికట్టాలి

నేతకాని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి ఈశ్వర్ నేతకాని

ప్రజాపక్షం/నూగూరువెంకటాపురం:వెంకటాపురం మండలంలో పలు గ్రామాలలో పారిశుధ్య సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టు ఉందని, పారిశుధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ నేతకాని సంక్షేమ వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి ఈశ్వర్ నేతకాని, ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. వర్షాకాల సీజన్ ప్రారంభం అయినందున టైఫాయిడ్, మలేరియా, డెంగీ లాంటి విష జ్వరాలు వచ్చే ప్రమాదాలు ఉన్నాయని, వెంటనే సీజనల్ వ్యాధులను అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం విడనాడాలని ప్రతి గ్రామాన్ని సందర్శించాలని, పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని, అన్ని గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయాలని, గ్రామాలలో రోడ్ల పక్కన ఉన్న చెత్త చెదారాన్ని శుభ్రం చేయాలని, మురికి కాలువలు శుభ్రం చేపించాలని, రోడ్ల పక్కన గడ్డి, చెట్ల పోదలు లేకుండా చేయాలని కో రారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం కోసం , సీ జన్ వ్యాధులకు తగ్గట్టుగా ఆసుపత్రిలో మెడిసిన్ ఉండేలా ముందే ప్లాన్ చేసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వై ద్య సదుపాయాలు లేక పేద ప్రజలు తమ ప్రాణాలను కా పాడుకోవడానికి కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆస్తులు అ మ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వ ఆసుపత్రిలో సీజన్ వ్యాధులకు తగ్గట్టుగా వైద్య సదుపాయాలు ముందే కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# లోకల్ బాడీ ఎన్నికలకు నాయకులు సిద్ధంగా ఉండాలి

ప్రజాపక్షం / హుస్నాబాద్ : రాబోవు లోకల్ బాడీ ఎన్నికలకు ప్రతి నాయకుడు కార్యకర్త సిద్ధంగా ఉండాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌బాబు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. సోమవారం ఆయన హుస్నాబాద్ పట్టణంలోని తన వ్యక్తి గత పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో ఏడు మండలాల నాయకులతో మండలాల వారిగా సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్‌బాబు మాట్లాడుతూ అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంతో జరుగబోవు స్థానిక ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నందున భారతరాష్ట్ర సమితి పార్టీ నుండి అత్యధిక స్థానాలను కైవశం చేసుకోవాలని దానికి ప్రతినాయకుడు, కార్యకర్త గ్రూపుల లేకుండ పార్టీ ఎవ్వరిన సూచించిన వారికి అందరు కలిసి సహకరించి గెలిపించుకుకోవాలని కోరారు. నేడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి దాదాపు 20 నెలల్లు కావస్తున్న నేటికి ముఖ్యంగా రైతులకు ఎన్నిక ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని పార్టీగా ప్రజల్లో చెడ్డ పేరు ఉన్నందున ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి కే సీఆర్ నాయకత్వంలో సబ్బండ వర్ణాలకు కలిగిన ప్రయోజనాలను వివరించి నియోజకవర్గంలో అత్యధిక ఎంపిటీసీ, సర్పంచ, జెడ్పిటీసీ, స్థానాల వరకు గట్టి పోటీ నిచ్చి పార్టీ పూర్వ వైభవం తెవాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో అయా మండలాల పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌కు సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి సందర్శించారు. ముందుగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రికి ఘన స్వాగతం పలికారు. ఇటీవల ఎన్ఎఎస్ ఫలితాలలో దేశంలో ఎంపికైన 50 జిల్లాలలో జనగామ జిల్లాకు చోటు దక్కిన నేపథ్యంలో కలెక్టర్ ఆయనకు కార్యచరణను ఎలా అమలుచేశారో వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జుబ్లీనగర్ బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎస్సార్

ప్రజాపక్షం/రేగొండ:భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం జుబ్లీనగర్ కు ఆర్టీసీ బస్‌ను ఎమ్మెల్యే సత్యనారాయణ ప్రారంభించారు. సోమవారం పరకాల ఆర్టీసీ డీఎం ఇతర అధికారులు, నాయకులతో కలిసి జుబ్లీనగర్ బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మహిళలకి మహాలక్ష్మీ పేరిట ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. పరకాల టు ములుగు వయా రేగొండ, జుబ్లీనగర్, బందారుపల్లి సర్వీసును అందరూ తప్పక సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. బస్సును ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే ప్రయాణికులు ఆర్టీసీ డీఎం తో కలిసి జుబ్లీనగర్ నుండి భీమ్ నగర్ తండా మీదుగా కొత్తపల్లి (బీ) వరకు బస్సులో ప్రయాణం చేశారు.

# విద్యార్థినికి సన్మానం

ప్రజాపక్షం/మహాదేవపూర్;మండలకేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థిని సబీనా తస్వీర్ ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ఉర్దూ పాఠశాల విద్యార్థిగా ఉత్తమ పాఠశాలగా ఎంపికవ్వడంతో గుర్తించిన ఉర్దూ అకాడమీ జిద్దా ట్రస్ట్ హైదరాబాద్ వారు విద్యార్థిని సబీనా తస్వీర్‌ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మొమెంటోను అందించి,నగదు పురస్కారం అందించారు.ఈ సందర్భంగా విద్యార్థిని సబీనాకు ముస్లిం మత పెద్దలు,పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# శ్రీసోమేశ్వర ఆలయంలో శాసనమండల ప్రతిపక్షనేత మధుసూధనచారి పూజలు

ప్రజాపక్షం/పాలకుర్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభువు శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో సోమవారం శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూధ చారి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధుసూధన చారికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించి ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్‌బాబు, సూపరిండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్‌కుమార్, నాగరాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తరిగొప్పలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రారంభం

ప్రజాపక్షం/తరిగొప్పుల: తెలంగాణ ఓపెన్ స్కూల్ పాఠశాలను జిల్లా కమ్యూనిటీ మానిటరింగ్ ఆఫీసర్ నాగరాజు, జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ ఎం శంకర్‌రావు సందర్శించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన చదవడం, రాయడం వచ్చిన వారు పదవ తరగతి పరీక్ష రాయడానికి అర్హులన్నారు. ఇంటర్మీడియట్ కూడా ఒక్క సంవత్సరంలోనే పరీక్ష రాసి పాస్ కావచ్చన్నారు. అనంతరం ఎంఈవో జానకి మాట్లాడుతూ మండలానికి ఓపెన్ స్కూల్ మంజూరు చేసిన కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంవో నాగరాజు, ఓపెన్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్ శంకర్‌రావు, కాంప్లెక్స్ హెచ్ఎం రవీందర్ నాయక్, వసంత్‌కుమార్, ఉపాధ్యాయులు సుమలత, నాగరాణి, అమర్‌నాథ్, కుమారస్వామి, శ్రీనివాస్, సీఆర్పీ మహాలక్ష్మి, కె అనూష, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

పల్లా సుందర్ రాంరెడ్డి

ప్రజాపక్షం/దేవరుప్పుల: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి గెలుపుకై అందరు కృషి చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి అన్నారు. మండలంలోని మాదాపురం గ్రామంలో బీఆర్ఎస్ సన్నాహక సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్ నాయక్, మాదాపురం ఎంపీటీసీ పరిధి ఇంచార్జి సోమనర్సయ్య, మండల మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం, నాయకులు సోమయ్య, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎమ్మెల్యే గండ్ర సత్తన్న

**ప్రజాపక్షం/గణపురం:** సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలంలో పర్యటించారు. రూ.52 లక్షలతో వివిధ గ్రామాలల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. గణపురం మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో ఎమ్మెల్యే యంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో గ్రామంలోని శివాలయం ప్రహరీ గోడ నిర్మాణ పనులు పూర్తి చేయగా,ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం బసవరాజుపల్లి గ్రామంలో యంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు, రూ.12 లక్షలతో నూతన అంగన్వాడి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అగ్రామంలో, గొల్లపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో పంచా



యతీరాజ్ రోడ్డు నుండి పోచమ్మ ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో అన్ని గ్రామాల సమగ్రాభివృద్దే తన ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేసి, రాష్ట్రంలోనే భూపాలపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దు తానని ఎమ్మెల్యే గండ్ర సత్తన్న అన్నారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్రజా సమస్యలపై ధర్నా



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ గారికి స్థానిక సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సింగారపు బాబు రత్నమాల ఆరూర్ కుమార్ హాజరై మాట్లాడుతూ 31 డివిజన్ రాజు గృహకల్ప పేస్ 1 లో మల్లు స్వరాజ్యం నగర్ సుమారు 450 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇక్కడ కరెంటు సదుపాయం లేదు మంచినీటి సదుపాయం లేదు రోడ్ సదుపాయం లేదు తక్షణమే ఇక్కడ ఒక విద్యుత్ ట్రాన్స్ఫారం వేయాలని ఇంటి నెంబర్ ఇవ్వాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు గున్నాల ప్రభాకర సాంబమూర్తి, అప్పాజీ వాణి, మూడేళ్ల ఉపేందర్, దివ్య సదానందం, మురళి, కిరణ్, మహబూబ్ పాషా, ఎండి బేగం, ఎండి మాషుబి, సూరయ్య , లక్ష్మి, రజిత, విజయ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ఓర్వలేకనే కాంగ్రెస్‌పై బురద చల్లుతున్న బిజెపి :వెంకన్న

**ప్రజాపక్షం/గూడూరు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక బిజెపి టిఆర్ఎస్ పార్టీలు బురద జల్లుతున్నాయని వచ్చే రోజుల్లో మానుకోట జిల్లాలోని గూడూరు మండలం రోల్ మోడల్‌గా మారనుందని గూడూరు మండల పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకన్న అన్నారు. సోమవారం గూడూరు పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలో ఉండి నిరుపేద ప్రజలకు ఎక్కడ కూడా ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని ఈ రోజు అర్హులైన వారికి ఇందిరమ్మ పేరుతో ఇండ్లు ఇస్తుంటే జీర్ణించుకోలేని రెండు పార్టీలు ఇష్టానుసారంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. రానున్న స్థానిక సంస్థలఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల జిల్లా నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి ఎడ్ల నరేష్ రెడ్డి బోల్లికోండ మధు వీరస్వామి రాసూల్ తదితరులు పాల్గోన్నారు.

## 42 శాతం రిజర్వేషన్లు అమలు అందరి బాధ్యత

పూలే ఆశయ సాధన సమితి (పాస్) అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్



**ప్రజాపక్షం/కెయు క్యాంపస్ :** ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ ఆగదని, ఆర్డినెన్స్ తెచ్చుటకు విపక్షాలు సహకరించాలని పూలే ఆశయ సాధన సమితి (పాస్) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీ లోని జర్నలిజం విభాగంలో పూలే ఆశయ సాధన సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా సమావేశం జరిగింది.దీనికి పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఏడూ దశాబ్దాలుగా బడుగుల వెలుగులకు అడ్డంకి ఉన్న రిజర్వేషన్ల అమలు కోసం నాటి ప్రభుత్వాలు ప్రయత్నం చేయలేదని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నుండి కూడా కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు అనేక చర్యలు తీసుకున్నదని అందులో భాగంగా కులగణన చేసి, శాసనసభ లో తీర్మానం చేసి పంపిస్తే చట్టబద్దత చేయకుండా బీజేపీ ప్రభుత్వం నానబెట్టి కాంగ్రెస్ పై నెపం నెట్టే ప్రయత్నం చేసిందని దుయ్యబట్టారు. . ఈ సమావేశం రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్,రాష్ట్ర బిసి సంక్షేమ మంత్రి పొన్న ప్రభాకర్,తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తీర్మాణం చేసింది. ఈ కార్యక్రమంలో పాస్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి. పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య,ఉమ్మడి జిల్లా కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, పాస్ నాయకులు శ్రీరాం వీరయ్య, డాక్టర్ వంగల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

**ప్రజాపక్షం/ఖానాపూర్:**మల్లయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. మండలంలోని దబ్బీర్‌పేట గ్రామానికి చెందిన ఎంసిపిఐ(యు) సీనియర్ నాయకుడు, ఓంకార్ సహచరుడు మాజీ సర్పంచ్ ఆకారపు మల్లయ్య వృద్దాప్యంతో బాధపడుతూ మరణించడంతో ఎంసిపిఐయూ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, ఖానాపురం మండల కార్యదర్శి కలకోట్ల యాదగిరి, ఏఐసిటియూ జిల్లా అధ్యక్షులు ఎండి మాషూక్ దబ్బీర్‌పేట గ్రామానికి చేరుకొని మల్లయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాదగోని రవి మాట్లాడుతూ కామ్రేడ్ ఆకారపు మల్లయ్య నీతి నిజాయితీగా విలువల కోసం పనిచేశారని, దబ్బీర్‌పేట గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించారని ఏనాడు అవినీతి, లంచగొండితనం వైపు చూడలేదని నిస్వార్థంగా బతికిన కమ్యూనిస్టు అని కొనియాడారు. తన వృత్తి పని చేసుకుంటు సాదాసీదాగా ప్రజలతో మమేకమై ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నాడన్నారు. ఆయన మరణం పీడిత ప్రజలకు తీరని లోటని వారి త్యాగాల బాటలో కొనసాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## షెడ్యూల్ ప్రాంతాల సమస్యలు పరిష్కరించాలలి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** షెడ్యూల్ ప్రాంతాల సమస్యలను పరిష్కరించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా కలెక్టర్‌కు ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాలలో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244ని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల పరిపాలనకు వర్తింపజేశాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతాలలో రాష్ట్ర గవర్నర్‌ను సంప్రదించి ఆదివాసీ అభివృద్ధి శాంతి భద్రతలు, నిబంధనలు రూపొందించడానికి రాష్ట్ర గవర్నర్‌కు అధికారం ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులపై ఆదివాసీ జీవన విధానాన్ని సంస్కృతి, సాంప్రదాయాలు విచ్చిన్నం చేస్తూ ఆదివాసీ చట్టాలను నిర్వీర్యం చేస్తూ




ఆదివాసీ జీవన మరణ పోరాటంలోకి నెట్టి వేసిందన్నారు. వెంకటాపురం మండల ఏజెన్సీ ప్రాంతాలు ముత్తారం, శాంతినగర్, కలిపాక, కల్వర్టు, రోడ్డు సమస్యలను పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. షెడ్యూల్డ్ ప్రాంతాల చట్టాలు, హక్కులు, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల ఉపాధ్యక్షుడు తాటి రాంబాబు, మంగపేట మండలాధ్యక్షుడు కుర్సం శివశంకర్, సోడిగోపి, బాడిశ కన్నయ్య, కుర్సం ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీరు కూడా ఇవ్వలేని స్థితిలో కార్పొరేషన్

సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యుడు బొట్ల చక్రపాణి




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** స్మార్ట్ సిటీ అమృత్ సిటీల ముద్దు పేర్లు పెడుతున్న కార్పొరేషన్ కనీసం పేదలకు మంచి నీరు కూడా ఇవ్వలేని దీనస్థితిలో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఉండడం దుర్మార్గమని సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి ఆరోపించారు. సోమవారం హనుమకొండ నార్త్ మండల కమిటీ ఆధ్వర్యంలో రెండవ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీ వాసులు ఖాళీ బిందెలతో కార్పొరేషన్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ రెండవ డివిజన్ భగత్ సింగ్ కాలనీ,నాలుగవ డివిజన్ పెద్దమ్మగడ్డ ప్రాంతంలోని జ్యోతిబసు ఫేస్2లో గత 20 సంవత్సరాల పైగా పేదలు నివసిస్తున్నారని, భగత్ సింగ్ నగర్ కాలనీలో 250 కుటుంబాలకు నీళ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ కింద పైప్ లైన్ ఏర్పాటు చేసి తక్షణమే ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్ ఇచ్చి నీళ్లు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అదే కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, వీధి స్తంభాలు లేవని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు టి ఉప్పలయ్య, నార్త్ ఏరియా కార్యదర్శి గాదె రమేష్,మండల కమిటీ సభ్యులు మంద మల్లేశం, ఇంజపల్లి రాజు, నాయకులు ఒంటెల పాపయ్య, అభిరామ్ రాజు, నవీన్, జనగాం యమున, అరిగెల రాజేశ్వరి, అల్లి కలమ్మ విజిగిరి, విజయ, పానుగంటి కమల, రజిత, జువ్వాడి శారద, నామోజు లక్ష్మి, పొగాకు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగం సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాపక్షం / వరంగల్ :** విద్యారంగం సమస్యలను పరిష్కరించాలని పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ముక రవి అన్నారు. వరంగల్ ప్రతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్‌ను కలిసి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు అనేక రకాల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు సమస్య, మరుగుదొడ్ల సమస్య అధికంగా ఉందన్నారు. తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకొని స్కావెంజర్లను నియమించాలని ఆయన కోరారు. జిల్లాలోని అనేక ప్రైవేట్ జూనియర్ కళాశాలలు అకాడమీల పేరుతో అధిక ఫీజులతో విద్యార్థులను పీడిస్తున్నాయని తక్షణమే అకాడమీల పైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ హాస్టల్లోని సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు సంక్షేమ హాస్టల్లో వసతులను మెరుగుపరచి నూతన సంక్షేమ హాస్టల్లో కూడా విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. జిల్లా నాయకులు రేవంత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు సకాలంలో పూర్తి చేయాలి

ఎంపిడిఒబాబు

**ప్రజాపక్షం/ కమలాపూర్:** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సకాలంలో ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వం అందించే డబ్బులను పొందాలని మండల అభివృద్ధి అధికారి గుండె బాబు సూచించారు. మండలంలోని గుండేడు, మర్రిపల్లిగూడెం, మర్రిపల్లి గ్రామాలలో పంచాయతీ అధికారులతో సందర్శించారు. ఇండ్ల నిర్మాణాలను, శానిటేషన్, నర్సరీ ప్లాంటేషన్, ఉపాధీ హామీ పనులు గ్రామపంచాయతీలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని అన్నారు. అదే విధంగా గుంతల నిర్మాణం చేపట్టాలని కోరారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ అధికారులు తప్పనిసరిగా రికార్డులను ఉపయోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపివో రమేష్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ మోహన్ నాయక్



ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల పరిధిలోని జెడ్ చెరువు తండా గ్రామంలో సోమవారం ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ మోహన్ నాయక్ ను మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ, పేదలకు సేవా కార్యక్రమాలు చేసేవారు రాజకీయంలో రావడం శుభ పరిణయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ కలర్ పూసి వదిలేసేది కాదని కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటామన్నారు. నాతో ఉన్నవారు కొందరు బస్సు ఎక్కుతుంటారు. మరికొందరు బస్సు దిగుతుంటారు కానీ నాతో మంచి వారు ఉండటం వారికి హ్యాట్సాఫ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న కార్యకర్తలను ఎల్లవేళలా అండగా ఉంటామని మెదక్ రామయంపేట నియోజకవర్గం ప్రజలు మైనంపల్లి హనుమంతరావు కుటుంబానికి రాజకీయ భిక్ష పెట్టారని వారిని కడుపులో పెట్టి చూసుకుంటామన్నారు. నేను చేసిన సంక్షేమ కార్యక్రమాలు ఎవరు చేయలేరని నిరుపేద కుటుంబాలకు మైనంపల్లి కుటుంబం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఎన్నికలలో తాగించిచడం తినిపించడం నా స్టైల్ కాదని ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమన్నారు. మెదక్ ఏడుపాయల వన దుర్గ మాత అమ్మ వారికి ఏ ముఖ్యమంత్రి దర్శించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పిలిపించి అమ్మవారి దర్శన భాగ్యాన్ని కల్పించి 35 వేల కోట్ల నిధులు ఇచ్చిన ఘనత ప్రభుత్వానికే దక్కిందన్నారు. 29వేల కోట్లు మెదక్ చర్చికి కేటాయించిందన్నారు. అవసరానికి వాడుకునే వారు బీఆర్ఎస్ పార్టీ అని ఆంధ్ర వాళ్ళతో స్నేహం చేసిన వారు మీరు కాదా అని బిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. పార్టీ వ్యక్తిగతంగాఈనెల 17న మెదక్ లో టీపీసీసీ అధ్యక్షులు ఇన్చార్జి మంత్రి వివేక్ ఆధ్వర్యంలో డాక్టర్ మోహన్ నాయక్ తో పాటు మాజీ సర్పంచులు సుమారు 2000 మందితో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరుగుతుందన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరవేసేలా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన డాక్టర్ మోహన్ నాయక్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మైనంపల్లి హనుమంతరావు సూచనల మేరకు పార్టీ అధిష్టానానికి కట్టుబడి ఉండి పార్టీలో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అమరసేనా రెడ్డి, నసీరుద్దీన్, పంజా మహేందర్, కొమ్మొట సత్యనారాయణ, చంద్రపాల్, నాగ రాజు, దేమే యాదగిరి, సరాఫ్ యాదగిరి, కొమ్మాట బాబు, ఆకుల బాలయ్య, బాజా రమేష్, రవీందర్ రెడ్డి,సామల మహేష్,యూత్ అధ్యక్షులు రాంచందర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, రిషికేష్, లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## దాడిచేసిన వారిని శిక్షించాలని ప్రజావాణిలో ఫిర్యాదు



ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని బిజిలీపూర్ గ్రామంలో దళితులపై అమానుషంగా దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అదేవిధంగా ఎస్పీ కార్యాలయంలో అదనపు ఎస్పి మహేందర్‌ను కలిసి నిందితులను అరెస్టు చేయాలని కోరారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాషి సంజీవ్ , జిల్లా నాయకులు పంచమి చంద్రం, హ్యూమనిస్టు లక్ష్మ ణ్‌లు మాట్లాడుతూ ఇటీవల దళిత యువకులు రాంచరణ్, సాయివర్ధన్‌లను కొందరు దళితేతరులు దాడిచేసి కులంపేరుతో దూషించి అవమానించారన్నారు. అడ్డువచ్చిన తల్లిదండ్రులను సైతం దాడి చేసి అవమానించారని అన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్‌పిలు గ్రామాన్ని సందర్శించి పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించి దళితులకు రక్షణ కల్పించాలని ప్రజావాణిలో కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు తదితరులు ఉన్నారు.

## బెండ మధుకు ప్రతాపరెడ్డి శుభాకాంక్షలు

ప్రజాపక్షం/గజ్వేల్:గజ్వేల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెండే మధుకు సోమవారం ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించి మిఠాయి తినిపించారు. అలాగే ఆయన మాతృమూర్తి, సింగాటం తాజా మాజీ సర్పంచ్ బెండే లలిత అనారోగ్యంతో బాధపడుతుండగా, ప్రతాప్ రెడ్డి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ టౌన్ అధ్యక్షులు నవాజ్ మీరా, నాయకులు దమ్మని కిష్టయ్య, తోట శ్రీనివాస్ గుప్త, గడియారం స్వామి చారి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజిలిపూర్ దళితుల పైదాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలి

### జిల్లా కలెక్టర్, ఎస్‌పిలకు డిబిఎఫ్ విన్నపం



ప్రజాపక్షం/మెదక్:శివ్వంపేట పేట మండలం బిజిలిపూర్ దళితుల పై దాడి చేసిన నింధితులను తక్షణమే అరెస్టు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు బాధితులు విన్నవించారు. అనంతరం ఎస్‌పి కార్యాలయంలో అడిషన్ ఎస్‌పి మహేందర్ కలిసి నిందితులను అరెస్టు చేయాలని కోరారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్,జిల్లా నాయకులు పంచమి చంద్రం, హ్యూమనిస్టు లక్ష్మణ్‌లు మాట్లాడుతూ, తొలి ఏకాదశి పండుగ నాడు దళిత యువకులు రాంచరణ్ (17), సాయి వర్ధన్ (17) లు స్థానిక కిరాణా షాపులో వస్తువులు తీసుకొని తిరిగి వస్తుండగా దళితేతరుడైన తుమ్మల మధు అనవసరంగా జోక్యంచేసుకొని దూషించి దాడికి పాల్పడ్డారు. విషయం తెలుసుకొని అక్కడికి వెళ్ళిన అన్నదమ్ములైన పెద్దళ్ళో నవీన్, ప్రవీణ్,ప్రభులు మధును నిలదిసి ప్రశ్నించగా మిగతా మరో 20 మంది దళితేతరులు వాళ్ళపై సైతం దాడిచేశారన్నారు. అడ్డంపోయిన దళిత మహిళ శ్యామల ఆమె భర్త ఆశయ్య లను సైతం కులం పేరుతో దూషించి దాడికి పాల్పడ్డారన్నారు. అదే రోజు బాధితులు శివ్వంపేట పోలీస్ స్టేషనుకు వెళ్ళగా బాధితులను తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చెయించారన్నారు.బాధితులఫిర్యాదు మేరకు తుమ్మల మధు మరో అయిదుగురి పై పోలీసులు ఎస్‌సి, ఎస్‌టిఅత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసినందున నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. కేసును ఉపసంహరించుకోవాలని బాధితుల పై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. రాజీచేసుకోకపోతే సామాజిక బహిష్కరణ చేస్తామని హెచ్చరిస్తున్నందున పోలీసులు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దళితులపై దాడులను ఐక్యంగా ప్రతిఘటించాలన్నారు. సామాజిక బహిష్కరణ కు పాల్పడే ప్రమాదం వున్నందున జిల్లా కలెక్టర్, ఎస్‌పి లు గ్రామాన్ని సందర్శించి పౌర హక్కు ల దినోత్సవాన్ని నిర్వహించి దళితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధితుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణలకు అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు దోహదం

### జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి




ప్రజాపక్షం/శివ్వంపేట : విధ్యార్థులకు నూతన ఆవిష్కరణలకు అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఎందో దోహదపడుతాయని జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్‌లపై ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి హాజరై మాట్లాడారు. పాఠశాల స్థాయిలోనే శాస్త్ర సాంకేతిక రంగాలవైపు మళ్లించడానికి అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు దోహదపడుతాయని అన్నారు. కేంద్రం ఇటీవలే జిల్లాలో 25 పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయనుందని,ప్రతీ పాఠశాలకు రూ. 10లక్షల విలువైన రోబోటిక్స్‌తో పాటు అధునాతన ప్రయోగ పరికరాలను అందజేశారని తెలిపారు. ఈ కేంద్రంలో 12పాఠశాలలకు సంబంధించిన 36 మంది ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం విద్యార్థులచే చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్యానాయక్, ప్రధానోపాధ్యాయులు, కోర్సు కోఆర్డినేటర్ బాలచంద్రం, రిసోర్స్ పర్సన్‌లు ఉన్నారు.

## ప్రజల సమస్యలు తీర్చడానికి ప్రజావాణి

### తహసీల్దార్ బి. అశోక్



ప్రజాపక్షం/కొండాపూర్: మండల ప్రజల యొక్క సమస్యలు తీర్చడానికి ప్రజావాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తహసీల్దార్ బి అశోక్ అన్నారు.ప్రతి సోమవారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 01.30 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగానే సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్బంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను దరఖాస్తు రూపంలో అందజేసి రసీదు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తుల పరిశీలన సంబంధిత అధికారులతో సమన్వయంపై సమస్య పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎంపిడిఒ ,ఎంపిఒ ,ఎంఇఒ ఇరిగేషన్ విద్యుత్ ఎఇలు అగ్రికల్చర్ హార్టి కల్చర్ ఎఒలు వివిధ శాఖలు అధికారులు పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు.

# రైతు ద్రోహి కాంగ్రెస్ ప్రభుత్వం

**సాగుకు సహకరించని సర్కార్**

**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్**



ప్రజాపక్షం/గజ్వేల్:ఒకవైపు ప్రకృతి, మరోవైపు సర్కార్ సహకరించక పోతుండడతో రాష్ట్రంలో పంటల సాగు తగ్గి వ్యవసాయం సంక్షోభం దిశగా వెళ్తున్నట్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ విమర్శించారు. సోమవారం ఆయన మీడియా మాట్లాడుతూ, ప్రభుత్వానికి ముందు చూపు లేదని, వ్యవసాయంపై శ్రద్ధ లేకపోవడంతో ప్రతీ రోజు అన్నదాతల మరణ మృదంగం కొనసాగుతూందోని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి వ్యవసాయరంగం తిరోగమనం ప్రారంభం అయిందని, కెసిఆర్ హయాంలో ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతగా, సాగునీటి రంగాన్ని తీసుకున్నట్లు చెప్పారు. దీంతో సాగుకు 24 గంటల కరెంట్, రైతుబంధు, రైతుభీమా, సాగునీరు, మేలైన విత్తనాలు, ఎరువులు అందించేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అంతేకాకుండా కరోనా కష్టకాలంలో కూడా రైతు ముంగిట్లో మద్దతు ధర ఇచ్చి పండించిన పంటలు కొనుగోలు చేసినట్లు స్పష్టం చేశారు. రైతులు ఆకాశం ముఖం చూడకుండా కాలువలో నీళ్లను చూసి పంట వేసుకోవాలనే ముందు చూపుతో కెసిఆర్ కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, రామదాసు వంటి ప్రాజెక్టులు అనతి కాలంలో పూర్తి చేసి సాగునీళ్ల అందించగా, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో కెసిఆర్ కు పేరు రావద్దనే కక్షగట్టి లక్షలాది ఎకరాలకు సాగునీరు ఇవ్వకుండా రైతుల క్షోభకు గురి చేస్తుందని చెప్పారు. అటు గోదావరి, ఇటు కృష్ణా నదిలో ఎగువ రాష్ట్రాల్లో వరద వస్తున్నా, నీటిని ఎత్తిపోయకుండా ప్రభుత్వం చోద్యం చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితి నెలకొన్న ఈ సీజన్లో రైతులు ఆశగా ప్రాజెక్టులు, కాలువల వైపు చూస్తున్నారని, ప్రభుత్వం నీళ్లిస్తదో? లేదో అనే ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. దీంతో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిందని, అత్యంత ఎత్తులో ఉన్న కాళేశ్వరం మన జిల్లాకు కల్పతరువని, కాగా కెసిఆర్ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ జలాశయాలను నిర్మించి అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. మోటార్లు ఆన్ చేసి గోదావరి వరద నీటిని ఎగువకు పంపింగ్ చేయకపోవడంతో నీటి కోసం రైతులు ఆశగా ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని వెంటనే గోదావరి నదిలో మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లన్నీ నింపి రైతాంగానికి సాగునీళ్ల అందించాలని డిమాండ్ చేశారు. పదేళ్ళ కెసిఆర్ పాలనలో ఒక్కరోజు కూడా ఎరువులు, విత్తనాల కోసం ఇబ్బంది పడలేదని, ఇప్పుడు మాత్రం కాంగ్రెస్ మార్క్ పాలనలో మళ్ళీ ఎరువుల కోసం లైన్లో నిలబడే దుస్థితి వచ్చిందని అన్నారు. ఒక వైపు ఎరువుల ధరలు పెంచి, కృత్రిమ కొరత సృష్టిస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తడం లేదని అన్నారు. రెండు దఫాలుగా రైతుబంధు ఎగగొట్టి, అరకొరగా రైతు రుణమాఫీ చేసి, రైతు బంధు ప్రీమియం కట్టకుండా, పండించిన పంటల డబ్బులు సకాలంలో వేయకుండా ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుందని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతుల ఆత్మహత్యలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయని, ఇప్పటికైనా వ్యవసాయాన్ని నిలబెట్టే చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో రైతాంగం నుండి ప్రతిఘటన ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు రమేష్ గౌడ్, శివకుమార్, ఉమర్, నిజాం తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థుల సమస్యలు పరిష్కారం



ప్రజాపక్షం/మహాదేవ-పూర్;మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ,జూనియర్ కళాశాల విద్యార్థుల సమస్యలు పరిశ్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖా మంతి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా రాజ కుమార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉ న్నత,ప్రాథమిక ,కళాశాలల విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించి ఫీజు బకాయిలు విడుదల చేసి వారికి మౌళిక వసతులు కల్పించి సమస్యలు పరిష్కరించాలని అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా డిగ్రీ విద్యార్థులు దూర ప్రాంతాల నుండి వస్తూ ఇబ్బందులెదుర్కొంటున్నారని వారికి హాస్టల్ వస తి కల్పించాలని అన్నారు.పెండింగ్‌లో ఉన్న ఫీసు బకాయిలు వెంటనే విడుదల చేయాలని వినతి ప త్రంలో కోరినట్లు తెలిపారు.

## వికలాంగుల మండల అధ్యక్షుడిగా సమ్మయ్య



ప్రజాపక్షం/మహాదేవపూర్;వికలాంగుల మండల అధ్యక్షునిగా వీరగంటి సమ్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సోమవారం మండలకేంద్రంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు బెల్లపెల్లి సురేష్ అధ్యక్షతన వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వంశి గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మండల వికలాంగుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షుడు చిటికేసి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి కొమురమ్మ,కార్యదర్శి చేకుర్తి రాజబాబుకోశాధికారి చంతకుంట నాగమణి,ప్రచార కార్యదర్శి చిటికేసి చంద్రమోహన్‌లను ఎన్నుకున్నారు.అనంతరం వంశి గౌడ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నేతన కమిటీలను నియమిస్తున్నామని వికలాంగుల హక్కుల కోసం నియమించే కమిటీలు వితంతువులు,వృద్ధులకు 4 వేలు,వికలాంగులకు 6 వేలు పెన్షన్‌లు ఇవ్వాలని అన్నారు.అనంతరం ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపెల్లి సురేష్ మాట్లాతూ వికలాంగుల హక్కుల సాధన కోసం ఎమ్మార్పిఎస్ అండగా ఉంటుందని అన్నారు.మందకృష్ణమాదిగ పోరాటం ద్వారానే వికలాంగులకు అనేక రకాల లబ్ధి చేకూరుతుందని అన్నారు.అనంతరం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వినతిపత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ యువసేన అధ్యక్షుడు మంథని రవితేజ,టౌన్ అధ్యక్షుడు చింతకుంట్ల సదానందం,సుశాంత్ పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో హరితహార మొక్కల పంపిణీ

ప్రజాపక్షం/రేగోడ్:మండలంలోనికొండాపూర్ హరితహార లో భాగంగా సోమవారం ఇంటింటికి పంపిణీ చేయడం జరిగిందని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ దశరత్ నాయక్ అన్నారు ఇంటి పరిసరాల్లో నాటుకునేందుకు బొప్పాయి మునగ తదితరమొక్కలనుపంపిణీచేయడం జరిగిందని అన్నారు

## జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ ఫం కజ్ పిర్యాదులను స్వీకరించారు. పిర్యాది సమస్యలను ఓపి గ్గా విని వారి సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి చేయవలసిందిగా ఎస్.హెచ్.ఓ లకు సూచనలు ఎస్పీ చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన పిర్యాదుదారుల నుండి పిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ఓపికగా విని తక్షణ పరిష్కారం కోసం సంబందిత యస్‌హెచ్ఓలకు పోన్ ద్వారా మాట్లాడి వారి సమస్య స్థితిని అడిగి తెలుసుకున్నా రు. జిల్లా ప్రజలు త మ సమస్యకు పరిష్కారం దొరకని సందర్భంలో నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఏలాంటి పైరవీలకు తావు లేకుండ స్వచ్ఛందంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలన్నారు. సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించేందుకు సత్వర న్యాయం చేసేందుకే పోలీసు శాఖ ప్రజలకు మరింత దగ్గరయ్యేలా ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలసిందిగా ఎస్పీ తెలిపారు.

## అమ్మవారి దర్శించుకున్న పృథ్వీరాజ్



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :పటాన్ చెరు నియోజకవర్గంలోని గడ్డపోతారం గ్రామంలో బోనాల పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ఉత్సవాల్లో బీఆర్ఎస్ నాయకులు మాదిరి వృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లిని భక్తి శ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్థులు ఆయనను ఆదరంతో సన్మానించారు. బోనాల సందర్భంగా గ్రామంలో డప్పుల వాయిద్యాల నడుమ ఊరేగింపు జరగగా మహిళలు సంప్రదాయ వస్త్రదారణలో బోనాలను తలపై ధరించి తల్లికి నైవేద్యం సమర్పించారు. వృథ్వీరాజ్ గ్రామ ప్రజలతో కలిసి పూజ కార్యక్రమాల్లో పాల్గొని వారి ఉత్సాహాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాలు మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఇలాంటి ఉత్సవాలు సమాజంలో ఐక్యత ,సాంఘీక సౌహార్దాన్ని అని పేర్కొన్నారు. బోనాల పండుగ సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గ కంది మండలంలోని బేగం పేట గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ మహేష్ గౌడ్ ఆద్వర్యంలో నిర్వహించిన ఫలారం బండి ఊరేగింపులో పాల్గొన అమ్మవారిని బీఆర్ఎస్ నాయకులు మాదిరి వృథ్వీరాజ్ దర్శించుకున్నారు.

## మెడలో గొలుసు చోరీ నిందితుడు అరెస్ట్




ప్రజాపక్షం/జఫర్‌గడ్: మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన చీపురు సులోచన రాత్రి ఇంట్లో మెడలోని పుస్తెల తాడు దొంగిలించుకుపోవడంతో ఆ నిందితుల్ని పట్టుకుని రిమాండ్‌కు పంపండం జరిగిందని వర్ధన్నపేట సీఐ కె శ్రీనివాసరావు, ఎస్ఐ రాంచరణ్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓబులాపురం గ్రామానికి చెందిన సులోచన కుమారుడు చర్లపల్లిలో ఉంటుండగా మనువళ్లు చీపురు అఖిల్, ఆయన తమ్ముడు మైనర్ ఇద్దరు కలిసి ఈనెల 10న సులోచన తన ఇంట్లో నిద్రిస్తుండగా తెల్లవారు జామున 3 గంటలకు వారిద్దరు కలిసి బలవంతంగా మెడలోని బంగారు గొలుసుకు దొంగిలించుకుపోతుండగా ఒకే సారి ఆమె కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు లేవడంతో దీన్ని గమనించి గొలుసును తెంపుకుని పల్సర్ బైక్‌పై పారిపోవడం జరిగిందని తెలిపారు. ఇంటికి పోతే దొంగతనం విషయం బయటపడుతుందని తమ్మడపల్లి జంక్షన్‌లో అట్టి గొలుసును ముండ్ల పొదలో దాచిపెట్టి సోమవారం రోజున దాన్ని తీసుకు వెళ్తుండగా నల్లగొండ క్రాస్ వద్ద పోలీసులు వారిని పట్టుకుని పల్సర్ బైక్‌ను అట్టి బంగారాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. చోరీ సొత్తును రికవరీ చేయడంలో సిబ్బంది చేసిన కృషిని వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేష్, కానిస్టేబుల్ పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.

## తుంగ పూలతో కాలనీ వాసుల ఇబ్బంది

ప్రజాపక్షం/హుస్నాబాద్ : హుస్నాబాద్ పట్టణంలోని 7వ వార్డులో ఇళ్లు నిర్మించుకోకుండ ఉన్న ఖాళీ ప్లాట్స్‌లో వీపరీతంగా తుంగ పూలు పెరిగి ప్రక్కన ఉన్న కాలని వాసుల ఇళ్లో చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మున్సిపల్ కమీషనర్ జోక్యం తీసుకుని ప్లాట్ యజమానులకు గాని పొలం దారులకు గాని వాటిని తోలగించుకోవాలని కోరుతూ వారికి నోటీసులు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మున్సిపల్ కమీషనర్‌కు బిఆర్ ఎస్ పార్టీ నాయకుడు ఐలేని మల్లికార్జున్‌రెడ్డి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఖాలీగా ఉన్న ప్రదేశాల్లో వర్షాలకు విపరీతంగా తుంగ పెరిగి అది కాస్త ఎండి పొడి రూపంలో ప్రక్కన ఇళ్లను మనుషులపై పడి దద్దుర్లు వస్తున్నాయని ఆయన అన్నారు. వాటి నివారణకోసం కమీషర్‌కు పలు మార్లు విన్నవించిన పట్టించుకోవడడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు . వారం రోజుల్లో కమీషనర్ జోక్యం చేసుకుని వాటిని నివారించకుంటే బిఅర్ ఎస్ పార్టీ వైపు నుండి ఆ కాలని వాసులతో మున్సిపల్ కార్యలయం మందు ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యూత్ అధ్యక్షుడు వికాస్‌యాదవ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు లాభదాయకం : జావిద్

ప్రజాపక్షం/రేగోడ్:మండలంలోని మర్పల్లి గ్రామ శివారులో సోమవరం వ్యవసాయ భూములలో నీటి సౌకర్యం కలిగి ఉంటే ఆయిల్‌పామ్ సాగు చేసుకోవాలని అధిక దిగుబడి పొందవచ్చని రేగోడ్ వ్యవసాయ శాఖ అధికారి జావిద్ అన్నారు మర్పల్లి గ్రామ శివారులో సాగుచేసిన ఆయిల్ పామ్ పంటను పరిశీలిచారు. పలు సూచనలు ఇచ్చారు .ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఎకరా వరికి సరిపడా నీరు ఉంటే నాలుగు ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేసుకోవచ్చని అన్నారు. చెట్టు ధర 200 ఉండగా ప్రభుత్వం రైతులకు కేవలం 20 రూపాయిలకే అదిస్తుందని అన్నారు.ఆయిల్ పామ్ సాగు చేసుకునే రైతుకు సంవత్సరానికి 4 200సబ్సిడీకూడావస్తుందన్నారుఆయిల్‌పామ్ సాగుతో పాటు ఇంతర పంటలు వేసుకోవచ్చునితెలిపారు.

## ఢిల్లీలో రాహుల్ గాంధీని కలసిన తూర్పు జయప్రకాశ్ రెడ్డి



ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :టిపిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి డిల్లిలో రాహుల్ గాంధీని కలసి తన కుమార్తె జయారెడ్డి వివాహానికి రావాల్సిందిగా కోరారు. అంతే కా కుండా జగ్గారెడ్డి కుటుంబ సమేతంగా వివాహ పత్రికను రా హుల్ గాంధీకి అందించి కలిసి తనకూతురు వివాహానికి ఆహ్వానించా రు.

## ఉపాధ్యాయ వృత్తి సమాజానికి ఆదర్శం

### స్థానిక ఎమ్మెల్యే చింతాప్రభాకర్



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:ఉపాద్యాయ వృత్తి సమాజానికి ఆదర్శం అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ అన్నారు. పీచీర్యాగడీజెడ్‌పిహెచ్ఎస్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పట్లోళ్ల సురేష్ ఉద్యోగ విరమణ అభినందన సభను సంగారెడ్డి జెఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాత స్థానం గురువుకు ఉంటుందని పేర్కోన్నారు. ఉద్యోగ విరమణ సందర్భంగా పట్లోళ్ల సురేష్‌ను శాలువాతో ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ సిడిసి చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి ,విజేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామప్ప తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటా

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని పాలకుర్తి గూడూరు గ్రామాలలో మృతిచెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన చిట్యాల సంపత్, గూడూరు గ్రామానికి చెందిన సోమక్కలు మృతిచెందడంతో మృతదేహానికి ఎర్రబెల్లి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటానన్నారు. ఆయన వెంట మండల పార్టి అధ్యక్షుడు నవీన్, సొసైటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, బాలు నాయక్, శ్రీనివాసరావు, ఎల్లయ్య, మధు, కరుణాకర్‌రెడ్డి, నాగన్న, వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, సమ్మయ్య, సంపత్, నారాయణ, రాజేంద్ర చారి, మదార్, సంధ్యారాణి, మంజుల, ఐలయ్య, విజయ్‌కుమార్, తదితరులున్నారు.

## హత్యాయత్నం కేసులో ఒకరి అరెస్ట్

ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల పరిధిలోని నర్లాపూర్ గ్రామంలోగత కొన్ని సంవత్సరాల నుండి నార్లపూర్ గ్రామానికి చెందిన పొలంపల్లి నవీన్ తండ్రి నర్సింలు కు బత్తుల పర్శ రాములు తండ్రి బాలయ్య అను వ్యక్తులకు వారి భూమి హద్దుల విషయంలో గొడవలు జరుగుతుండగా, తేదీ 13.07.25 రోజున మధ్యానం సమయంలో పిర్యాది నవీన్ తన భూమి వద్ద పనులు చేసుకుంటుండగా, బత్తుల పర్శ రాములు అను వ్యక్తి జరుగుతున్న గొడవలను మనసులో పెట్టుకొని ఫిర్యాదిని చంపాలనే ఉద్దేశ్యంతో పారా తో పిర్యాది తల పై కొట్టి గాయపర్చగా, అక్కడ ఉన్న కొందరు ఆపినారు అని ఫిర్యాదు రాగా, కేసు నమోదు చేసి విచారణ అనంతరం పిర్యాదిని చంపడానికి ప్రయత్నించిన బత్తుల పర్శ రాములు ను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపనైనది. ఎవరైనా క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని నిజాంపేట ఎస్ఐ రాజేష్ గారు తెలిపినారు.